క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



అభినందిస్తున్న కరస్పాండెంట్ ఎస్.నాయర్

సుల్తానాబాద్: వరంగల్ జిల్లా కేంద్రంలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 7తేదీన అండర్–16 విద్యార్థుల విభాగంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు కేరళ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ సిజ్జు ఎస్.నాయర్ తెలిపారు. విద్యార్థులను ఆదివారం పాఠశాల ఆవరణలో సన్మానించారు. 3వ తేదీన పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించగా సుల్తానాబాద్ కేరళ మోడల్ హైస్కూల్ విద్యార్థులు ఎస్.ఆశిష్, డి.ప్రచేతన్ 100మీ, 400మీ పరుగు పందెంలో ప్రతిభ కనబరిచారు. కరస్పాండెంట్ సిజ్జు ఎస్.నాయర్, స్మిత, ఎస్.నాయర్, వ్యాయామ ఉపాధ్యాయులు అజయ్‌కుమార్, వై.అనిల్ విద్యార్థులను అభినందించారు.

'పద్మశాలీ యుద్ధభేరి' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జూలపల్లి: పద్మశాలీ సామాజిక వర్గానికి అన్ని పార్టీలు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ పద్మశాలి రాజకీయ యుద్ధ భేరి పోస్టర్‌ను ఆదివారం జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ మండల కేంద్రంలో సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. 13న కోరుట్లలో నిర్వహించే పద్మశాలీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు నేతన్నలు కుటుంబ సమేతంగా తరలివచ్చి ఐక్యత చాటాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి యువత మండల అధ్యక్షుడు మేరుగు రమేశ్, నాయకులు ఉప్పుల తిరుపతి, అందె రాజయ్య, చిప్ప శంకరయ్య, తేలుకుంట రాజమల్లు, రాజేశ్వర్, దీకొండ అంజన్న, సంబారి ఆంజనేయులు, అందె కనుకయ్య, కొండ సత్యం, సిరిపురం సత్యం, శంకరయ్య, కొండ పోచమల్లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన మానుపాటి కార్తీక్‌కు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.21వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. గుండారం గ్రామానికి చెందిన నంది లక్ష్మికి మంజూరైన రూ.10వేల చెక్కును బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు.

నిబంధనల ప్రకారం రోడ్డు వేయాలి



మాట్లాడుతున్న గాజుల రాజమల్లు

సుల్తానాబాద్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ రోడ్డుపనులు చేయాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, సింగిల్‌విండో డైరెక్టర్ గాజుల రాయమల్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిరుదు రాధాకృష్ణ కోరారు. పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రోడ్డుకు రూ.కోటి మంజూరు కాగా పనులు జరుగుతున్నాయని, నిబంధనల ప్రకారం జరగకపోవడం మూలంగా పనులను నిలిపివేయాలని కోరారు. రోడ్డు పనుల్లో నాణ్యత లోపంతో పాటు అక్రమంగా తెస్తున్న మట్టిపై విచారణ చేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. రమేశ్, సుంక శ్రీశైలం, ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికే పార్టీ టికెట్

గోదావరిఖని: కష్టపడి పనిచేసిన వారికే పార్టీ టికెట్ లభిస్తుందని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు బి.సంజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక టీఎన్‌టీయూసీ కేంద్ర కార్యాలయంలో రామగుండం నియోజకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పెద్దపల్లి సత్యనారాయణ, సంగెపు రాజు, నగునూరి రాజయ్య, చల్ల రవీందర్, కంది చంద్రయ్య, కనకయ్య, ఓదెలు, అంకిరెడ్డి పాల్గొన్నారు.

శిథిలావస్థలో తహసీల్దార్ భవనం



శిథిలావస్థలో ఉన్న తహసీల్ కార్యాలయం

- అరకొర సౌకర్యాల నడుమ అధికారుల విధులు
- ఉరుస్తున్న పైకప్పు.. ఇరుకు గదులు..
- ఇబ్బంది పడుతున్న ప్రజలు, రైతులు
- పక్కాభవనం నిర్మించాలని డిమాండ్

ఓదెల: కురిసిన వర్షాలకు తహసీల్దార్ కార్యాలయ భవనం పైకప్పు ఉరవడం.. చాలీచాలని గదులతో అధికారులు, మండల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మండలాల వ్యవస్థ ఏర్పడ్డ తర్వాత నిర్మించిన భవనం కావడంతో శిథిలావస్థకు చేరింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పైకప్పు పగుళ్లు ఏర్పడి ఉరవడంతో అధికారులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

స్థలం కేటాయించినా.. నిధులు మంజూరు కాలేదు

తహసీల్ కార్యాలయం పక్కా భవనానికి స్థలం కేటాయించినప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. దీంతో ప్రస్తుతం కేవలం ఇరుకైన నాలుగు చిన్నగదుల్లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. తహసీల్దార్ చాంబర్ కేవలం నలుగురు కూర్చోవడానికి మాత్రమే పరిమితి కావడంతో ప్రజాప్రతినిధులు నిలబడాల్సి వస్తోంది. ప్రస్తుతం గది ఉరవడంతో అధికారులు కూడా తిప్పలు తప్పడం లేదు. డిప్యూటీ తహసీల్దార్ గది ఇరుకుగా ఉంది. విలువైన రికార్డులకు ప్రత్యేక గది లేకపోవటంతో వర్షానికి తడిచే అవకాశం ఉంది. రైతులు వారి భూముల క్రయ విక్రయాలకు ఉపయోగించే రిజిస్ట్రేషన్ గది కూడా ఇరుకుగా ఉండటంతో రైతులు నిలబడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన గుడూరి శ్రీనివాస్‌రావు సొంత ఖర్చులతో నిర్మించిన రేకుల షెడ్డు కింద ఆర్‌ఐలు, వీఆర్‌ఏలు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఓదెలలో తహసీల్ కార్యాలయానికి పక్కాభవనం నిర్మించాలని మండల ప్రజలు, అన్నదాలు కోరుతున్నారు.



ఇరుకు గదిలో రిజిస్ట్రేషన్‌లు (ఫైల్)

ఇరుకు గదులతో ఇబ్బంది



తహసీల్దార్ కార్యాలయం ఇరుకు గదులతో ఉంది. ఎన్నో ఇబ్బందులు పడుతున్నాం. రైతులకు రిజిస్ట్రేషన్ కోసం ప్రత్యేక గదులు నిర్మించాలి. సిబ్బందికి సైతం ప్రత్యేక గది లేకపోవడంతో పడరాని పాట్లు పడుతున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయాలి.

– జలపతి, మాజీ ఎంపీటీసీ, జీలకుంట

చాలా ఏళ్లక్రితం నిర్మించిన భవనం



ఓదెలలో ఆధునీకరణ పద్ధతుల్లో తహసీల్ కార్యాలయ భవనం నిర్మించాలి. చాలా ఏళ్ల క్రితం నిర్మించిన భవనంలోనే కొనసాగుతుండటంతో మండల ప్రజలు నరకయాతన పడుతున్నారు. వెంటనే సౌకర్యాలతో ఆఫీసు భవనం నిర్మించాలి.

– కాశవేని చేరాలు, రైతు, గోపరపల్లె

అరకొర సౌకర్యాల నడుమ విధులు



ఓదెలలో తహసీల్ కార్యాలయం పక్కాభవనం కోసం స్థలాన్ని కేటాయించినప్పటికీ నిధులు మంజూరు కాలేదు. ప్రస్తుతం అరకొర సౌకర్యాల మధ్యలోనే విధులు నిర్వర్తిస్తున్నాం. కావాల్సిన గదులను ప్రభుత్వం ఆధునీకరణ పద్ధతుల్లో నిర్మించాలి.

– బండ రాజేందర్, ఆర్‌ఐ, ఓదెల

ఘనంగా స్నేహితుల దినోత్సవం



గోదావరిఖనిటౌన్: వేడుకల్లో రాజ్‌ఠాకూర్



ఎలిగేడు: కేక్ కట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు



సుల్తానాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న బాల్యమిత్రులు



గోదావరిఖనిటౌన్: వేడుకల్లో నాయకులు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గర్రెపల్లిలో చిన్నారులు కేక్ కట్ చేసి ఫ్రెండ్‌షిప్ బ్యాడ్జి కట్టుకున్నారు.

'కష్టాల్లో నేనున్నానని ధైర్యం చెప్పేవాడే స్నేహితుడు'

గోదావరిఖనిటౌన్: సంతోషంలోనే కాదు కష్టాల్లో కూడా నేనున్నానని ధైర్యం చెప్పి సాయం చేసేవాడే నిజమైన స్నేహితుడని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆదివారం ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

గోదావరిఖనిటౌన్: ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీలకు అతీతంగా నాయకులు కేక్ కట్ చేసి ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను జరుపుకున్నారు. హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్, బీఆర్‌ఎస్ నాయకులు దీటి బాలరాజు, మోహిద్ సన్నీ, గుంపుల ఓదెలు, సిరాజొద్దీన్, కుక్కల రాజయ్య, పల్లెర్ల రమేశ్, జిమ్మిబాబు, శ్రీనివాస్, వినయ్, సాయి పాల్గొన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలోని 1989–90లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కొత్తపల్లి శ్రీనివాసరావు, చలెందుల చంద్రశేఖర్‌యాదవ్, దీకొండ తిరుపతి, అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్, కల్లెం శ్రీనివాసరెడ్డి, కేశెట్టి రవికుమార్, మందల వెంకటేశ్వర్లు, చెదల రాజేశం, తాటిపల్లి సతీశ్‌బాబు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆవుల శివకృష్ణ, కూరపాటి రవిచందర్, బి.సంతోష్, చకిలం సురేశ్, ప్రవీణ్, రాజు, సంపత్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేకు సన్మానం



సన్మానిస్తున్న ఆటో యూనియన్ ప్రతినిధులు

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంగణంలోకి నిర్ణీత సంఖ్యలో ఆటోలకు అనుమతిచేందుకు కృషి చేసిన మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వివేక్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణను ఆదివారం రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఆటో యూనియన్ ప్రతినిధులు సన్మానించారు. యూనియన్ అధ్యక్షుడు ఎండీ.రహీం, అనుమాస శ్రీనివాస్, రాజేశ్, రజాక్, శేఖర్, ఇమ్రాన్, రవి, శ్రీనివాస్, నిజాం ఉన్నారు.

గోశాల నిర్వహణ అభినందనీయం



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సుల్తానాబాద్: గోమాతను పూజిస్తే ముక్కోటిదేవతలను పూజించినట్టే శ్రీధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ సలహాదారు ఆలూరు శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మున్సిపాలిటీ స్థానిక యాదవనగర్‌లో బండారి భాగ్యలక్ష్మి–సూర్య దంపతుల గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బండారి సూర్య మూడేళ్ల క్రితం ఒక్క ఆవుతో ఇంట్లోనే గోశాలని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం దాతల సాయంతో సుమారు 40ఆవుల పోషణ చేయడం అభినందనీయమని కొనియాడారు. శ్రీధర్మశాస్త్ర గోశాల ఫౌండేషన్ అధ్యక్షుడు బండారి సూర్య, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజకుమార్, గోశాల ట్రెజరర్ బండారి భాగ్యలక్ష్మి, గోశాల సభ్యులు పూసాల శ్రీనివాస్, బండారి హరిహరన్, పెందోట పృథ్వీరాజ్, వెనిశెట్టి సదాశివం, కామ శ్రీను పాల్గొన్నారు.

నియామకం

మంథని: బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా మంథనికి చెందిన పోతరవేని క్రాంతికుమార్‌ను పార్టీ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ నియమించారు. ఈ మేరకు శనివారం క్రాంతికుమార్‌కు నియామక పత్రం అందించారు.

కొనసాగుతున్న సమ్మె

జూలపల్లి: గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికుల ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి దీక్షా శిబిరంలో గ్రామాల నుంచి వచ్చిన కార్మికులు పాల్గొని నిరసన తెలిపారు.

బండరాళ్లు తింటూ నిరసన

ఎలిగేడు: ఎలిగేడు మండల కేంద్రంలో జీపీ ఉద్యోగ, కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 32వ రోజుకు చేరింది. పారిశుధ్య కార్మికులు బండరాళ్లు తింటూ నిరసన తెలిపారు. జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య, మండల అధ్యక్షుడు తీట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శి కవ్వంపల్లి దేవయ్య పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: జీపీ కార్మికులు పాట్టేలుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గట్టయ్య, రాజబాబు, నాయకులు పాల్గొన్నారు.

'పునరావాస' నిధుల మంజూరుపై హర్షం

రామగుండం: అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు పెండింగ్ పునరావాస ప్యాకేజీ చెల్లించేందుకు నిధుల మంజూరు, పెద్దంపేట, రాయదండి పరిధిలోని కుర్సుకమ్మి భూముల్లో రైతులకు పట్టాల జారీ తుది దశకు చేరడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అసెంబ్లీ సమావేశాల నిమిత్తం హైదరాబాద్‌లో ఉన్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను ఆదివారం అంతర్గాం జెడ్పీటీసీ సభ్యుడు ఆముల నారాయణ, సర్పంచులు బాదరవేణి స్వామి, ధర్ని రాజేశ్, గుమ్ముల రవీందర్, ధర్మాజి కృష్ణ కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

✦ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా శంకర్

కమాన్‌పూర్: కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా రొంపికుంట గ్రామానికి చెందిన బాద్రపు శంకర్‌ను నియమించినట్లు మండల అధ్యక్షుడు వైనాల రాజు తెలిపారు. నియామక పత్రాన్ని ఆదివారం శంకర్‌కు అందజేశారు. సర్పంచ్ కట్కం రవీందర్, ఉప సర్పంచ్ గుమ్మడి సతీశ్, భూంపెల్లి రాజయ్య, గుమ్మడి శ్రీనివాస్, కోల నర్సగౌడ్, పెండ్యాల రాజు పాల్గొన్నారు.

✦ బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని బీసీ గరల్స్ హాస్టల్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీడీపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి బరిగెల కళావతి డిమాండ్ చేశారు. ఆదివారం హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిట్యాల అశ్విని, రామగిరి రాజేశ్వరి, బండారి స్రవంతి, నాయకులు ఏడుకొండలు, కంది చంద్రయ్య, దామోదర్‌రెడ్డి, రాజనర్సు, వీరేందర్, స్వామి, రాజశేఖర్ ఉన్నారు.

✦ గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

రామగుండం: గృహలక్ష్మి పథకానికి 10వ తేదీలోగా దరఖాస్తులు స్వీకరిస్తామని రామగుండం తహసీల్దార్ కె.కుమారస్వామి తెలిపారు. అర్హులైన వారు తమ ఖాళీ స్థలం హక్కు పత్రం, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణపత్రం తదితర జిరాక్స్ కాపీలను జతపరిచి దరఖాస్తు చేయాలని సూచించారు.

పంచాయతీ కార్మికులను పట్టించుకోవాలి



మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం 32 రోజులుగా సమ్మె చేస్తున్నా.. పాలకులు పట్టించుకోకపోవడం సమంజసం కాదని కార్మిక, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాజా అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులు బూడిగ గణేశ్, ముత్యంరావు, పూసాల రమేశ్, లక్ష్మీనారాయణ, అశోక్, భిక్షపతి, అంజయ్య, వెంకస్వామి, అంజయ్య, జ్యోతి, శారద, కృష్ణకుమారి, మొగిలి పాల్గొని మాట్లాడారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలన్నారు.

మణిపూర్ ఘటనకు నిరసనగా శాంతి ర్యాలీ



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న సంఘాలు

గోదావరిఖనిటౌన్: మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలకు, క్రైస్తవులపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా ఇంటర్ డినామినేషనల్ ఫెలోషిప్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం క్రైస్తవ సంఘాలు శాంతి ర్యాలీ నిర్వహించాయి. రామగుండం కార్పొరేషన్ కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ చౌరస్తా వరకు కొనసాగింది. క్రైస్తవులపై జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని, మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని నినాదాలు చేశారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాస్టర్ ప్రకాశ్, థామస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం బాధ్యులు పాస్టర్లు లాజరస్, ఇశ్రాయేలు, మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్ జాకబ్, సంఘాల నాయకులు ఎం.ఎస్‌రాజ్‌ఠాకూర్, జనక్ ప్రసాద్, జిమ్మిబాబు, దయానంద్ గాంధీ పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో పోరాటం



మాట్లాడుతున్న ముత్యంరావు

పెద్దపల్లిరూరల్: క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో 9, 10వ తేదీల్లో పెద్దపల్లి, గోదావరిఖనిలో మహాధర్నా నిరహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు అన్నారు. పెద్దపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం సమావేశమై సమీక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 9న పెద్దపల్లిలో, 10న గోదావరిఖనిలో మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే, సింగరేణి తదితర సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. కార్మిక హక్కుల చట్టాలు, ప్రభుత్వ రంగసంస్థల ఆస్తులను కాపాడేందుకు చేపట్టిన ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. భిక్షపతి, జ్యోతి, అంజయ్య, మొగిలి, లక్ష్మారెడ్డి, ఖాజా ఉన్నారు.

రైల్వే ఉన్నతాధికారికి కాంగ్రెస్ నాయకుల వినతి



వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ ప్రతినిధులు

రామగుండం: రామగుండం రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ రైల్వేస్టేషన్‌లో భాగంగా ఆధునీరణ పనుల ప్రారంభోత్సవానికి హాజరైన రైల్వే సీనియర్ డీఎంఈ శ్రీనివాస్‌కు స్థానిక కాంగ్రెస్ నాయకులు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అన్నింటికీ రామగుండంలో హాల్టింగ్ కల్పించాలని, ఒకటి, రెండో ప్లాట్‌ఫాంపై ఇరువైపులా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని, రెండో ప్లాట్‌ఫాంపై ప్రజలు నేరుగా చేరేందుకు రహదారి వ్యవస్థను అభివృద్ధి చేయాలని, ఇరువైపులా ప్రజల సౌకర్యానికి అనుగుణంగా పుట్ ఓవర్ వంతెనను నిర్మించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రతినిధులు ఈదునూరి హరిప్రసాద్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, తాజ్‌బాబా, సిరిశెట్టి సతీశ్, ఇబ్రహీం, అప్పాసి శ్రీనివాస్, జబ్బార్, షర్ఫొద్దీన్, ఇఫ్తాకర్ అహ్మద్, సూర తార, సారయ్యనాయక్, అంజత్, యాకూబ్, గౌస్‌బాబా, చంద్రయ్య ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ సదస్సును విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

గోదావరిఖనిటౌన్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ 11న స్థానిక మార్కండేయకాలనీలోని రాజ్యలక్ష్మి గార్డెన్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభ సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రవికుమార్ పిలుపునిచ్చారు. సదస్సుకు ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం రామగుండం కార్పొరేషన్‌లోని పలు డివిజన్లలో బుడిగె జంగాల కమిటీలను నియమించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ్ల రాకేశ్, కాసిపేట రాజయ్య, ముల్కల శ్రావణ్, మల్లికార్జున్, బుడగ జంగాల నాయకుడు తూర్పాటి సమ్మయ్య పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



సుల్తానాబాద్: నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్



మంథని: నివాళి అర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సుల్తానాబాద్: ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఆదివారం జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. పీఏసీఎస్‌లో శ్రీగిరి శ్రీనివాస్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజిత, కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ ఉన్నారు.

జూలపల్లి: ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ నివాళి అర్పించారు.

కాల్వశ్రీరాంపూర్: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి నివాళి అర్పించారు.

గోదావరిఖని: రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

కమాన్‌పూర్: కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో జయశంకర్ సార్ జయంతి నిర్వహించారు.

పాలకుర్తి: పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య, జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, ఎంపీవో షబ్బీర్ పాషా పాల్గొన్నారు.

మంథని: బీఆర్‌ఎస్ మంథని మండలాధ్యక్షుడు ఏగోళపు శంకర్‌గౌడ్, మంథనిలో జయశంకర్ సార్ విగ్రహానికి నివాళి అర్పించారు.



సుల్తానాబాద్‌రూరల్: కందునూరిపల్లెలో..

ఎలిగేడు: జెడ్పీవైస్ చైర్మన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, తహసీల్దార్ స్వర్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.

ఎలిగేడు: జూలపల్లి మండలంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో రమేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: ఎంపీపీ బాలాజీరావు, ఎంపీడీవో శశికళ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

ఓదెల: మండలంలోని ఓదెల, కనగర్తి, కొమిర, పొత్కపల్లి, గుంపుల గ్రామాల్లో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.